JAYABHERIDAILY.COM

ప్రభాత

# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి । సోమవారం 25-08-2025
Medchal - Malkajgiri । Monday 25-08-2025

jayabherinews

సంపుటి : 02 । సంచిక : 92 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 92 । Pages : 8 । ₹: 5

సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల నడుము అందాలను, బొడ్డును చూపించే 'పిచ్చి' ఉందంటూ బాలీవుడ్ నటి డైసీ షా సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక కన్నడ సినిమాలో హీరోయిన్‌గా నటించిన టైంని గుర్తు చేసుకుంటూ తన అనుభవాలను పంచుకుంది. బాలీవుడ్ కంటే సౌత్‌లో బొడ్డు, నడుమును ఎక్కువగా చూపించడం చూశానని ఆమె చెప్పింది. ముఖ్యంగా, ఒకసారి తాను కన్నడ ఛానెల్ చూస్తుండగా, అందులో ఒక నటుడు హీరోయిన్ నడుముపై పండ్లు వేసి, ఆమె నడుముని సలాడ్‌గా మార్చాడని డైసీ చెప్పకొచ్చింది. హీరోయిన్ల నడుము, పొట్టపై కెమెరా క్లోజప్ షాట్లు ఎక్కువగా పెట్టడం అన్ని ఇండస్ట్రీల్లో సాధారణమే అయినా, సౌత్‌లో అవి చాలా ఎక్కువగా ఉంటాయని ఆమె అభిప్రాయపడింది. డైసీ షా వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.



## పోలీసు కస్టడీలోకి వెళ్లితే రాజీనామా చేయాలి



2 లో

## ఓటు చోరీ చేసి భాజపా అధికారంలోకి వచ్చింది

3 లో




# ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణ

✍ జయభేరి, హైదరాబాద్ :

హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన 'ఆసియా పసిఫిక్ బయోడిజైన్ ఇన్నొవేషన్ సమ్మిట్ 2025' లో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. ఈ వేదికగా "ఇన్నొవేషన్ ఆఫ్ భారత్ ది బయోడిజైన్ బ్లూ ప్రింట్"ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. బయోడిజైన్ విధానం ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతునిస్తుందని చెప్పారు. మాన్యుఫాక్చరింగ్ స్థాయి నుంచి నూతన ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందడం శుభపరిణామమని అన్నారు. "భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ, ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి స్వదేశీ ఆవిష్కరణలు ఎంతో అవసరం. అలాంటి పరిశోధనలకు, ఆవిష్కరణల కోసం తెలంగాణ మద్దతునివ్వడమే కాకుండా వైద్య డేటాను వ్యక్తిగత డేటా గోప్యతా ప్రమాణాలకు లోబడి అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నూతన ఆవిష్కరణల కోసం విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, కార్పొరేట్ భాగస్వాములతో అనుసంధానం చేస్తాం. చాలా ఏళ్లుగా మన మేదస్సు ఇతర దేశాల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో మన ప్రతిభ పాటవాలు, నైపుణ్యత దేశ ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగించాల్సిన సమయం వచ్చింది. బయోడిజైన్ విధానం క్లినికల్ అవసరాలకు, ఆచరణాత్మక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందిస్తాయి. ఈ రంగంలో డాక్టర్ డి. నాగేశ్వర రెడ్డి నాయకత్వంలో నూతన ఆవిష్కరణల కోసం పరిశోధనా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయం. లైఫ్ సైన్సెస్ రంగంలో జాతీయ స్థాయిలో తెలంగాణ ఉన్నత స్థానంలో ఉంది. ముఖ్యంగా డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీ, ఇంప్లాంట్ టెక్నాలజీ, సర్జికల్ పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో తెలంగాణకు గణనీయమైన పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం ఒక స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతోంది. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న తెలంగాణ రైజింగ్ లక్ష్యంతో పని చేస్తున్నాం. వైద్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం సుల్తాన్‌పూర్‌లో దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైజెస్ పార్క్‌ను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేశాం. అక్కడ 60 కి పైగా ప్రపంచ, దేశీయ కంపెనీలు ఇప్పటికే పని చేస్తున్నాయి. వివిధ రంగాల్లో హైదరాబాద్ ఒక ప్రత్యేకమైన కేంద్రంగా ఎదగడంలో స్థానిక స్టార్టప్ కంపెనీలు, ఎంఎస్ఎంఈ లు, పరిశ్రమల సహకారం ఎంతో ఉంది.." అని అన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్..!

- బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు




✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల అంశం మళ్లీ ప్రాధాన్యత సంతరించుకుంది. హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనాయకులు ఈ విషయంపై చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, సలహా కమిటీ సభ్యులు పాల్గొన్న

...మిగతాది 2 లో



## హైడ్రా పేరుతో ప్రభుత్వం అరాచకం

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మడత పెట్టి కొట్టే రోజులు త్వరలో: కేటీఆర్

✍ జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 24:

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి నిప్పులు చెరిగారు. ఉప ఎన్నిక వస్తుందని పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు భయపడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తే.. ఉప ఎన్నికలు అంటే భయం ఎందుకని పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై పోటీ చేయాలని.. ఎవరు గెలుస్తారో చూసుకుందమంటూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఆయన సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డినా?.. కేసీఆరా? అనేది ప్రజలే తేలుస్తారని స్పష్టం చేశారు.

ఆదివారం హైదరాబాద్ మియాపూర్‌లోని ఒక ఫంక్షన్ హాల్ వేదికగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. దీనికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

...మిగతాది 2 లో

## ఇక మీ సహాయం అవసరం లేదు

- దీన్ని అడ్డం పెట్టుకునే కదా డొనాల్డ్ ట్రంప్ బెదిరిస్తున్నది
- ₹76000 కోట్లు ఖర్చు చేశాం
- ఇంకా నిధులు కేటాయించబోతున్నాం
- మోదీ సంచలన నిర్ణయం.. జై హింద్



✍ జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 24:

భారతదేశంలో సెమీకండక్టర్ ఉత్పత్తి, రూపకల్పనను మెరుగుపరచడానికి, కేంద్ర ప్రభుత్వం తన సెమీకండక్టర్ పథకం 1.0 యొక్క మిగిలిన నిధులను ఉపయోగించి రెండు లేదా మూడు అదనపు పథకాలను ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. అదే సమయంలో, సెమీకండక్టర్ పథకం 2.0 కోసం కొత్త డ్రాఫ్ట్ గురించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖతో తీవ్రంగా చర్చిస్తున్నట్లు సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ తెలిపారు.

...మిగతాది 2 లో

## భారత్ లేకుండా ఏమీ చేయలేరు

- వెంటనే మోదీతో మాట్లాడండి
- మోదీని తక్కువ అంచనా వేయవద్దు
- భారత్‌ను శత్రువుగా భావిస్తే అమెరికాకు పెను విపత్తు
- నిక్కీ హేలీ తీవ్రంగా ఖండించారు



✍ జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 24:

మెరికా మాజీ ఐక్యరాజ్యసమితి రాయబారి నిక్కీ హేలీ, చైనా యొక్క పెరుగుతున్న ప్రభావాన్ని నియంత్రించడానికి, భారతదేశంతో సంబంధాలను అమెరికా సరిదిద్దుకోవాల్సిన అవసరాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గట్టిగా నొక్కి చెప్పారు. మిత్రదేశమైన భారతదేశాన్ని దూరం చేయడం, అమెరికా ప్రయోజనాలకు పెద్ద ముప్పు అని ఆమె తీవ్రంగా హెచ్చరించారు.

...మిగతాది 2 లో

## అన్నదాత సుఖీభవ పథకంపై రైతులకు కీలక అలెర్ట్!

✍ జయభేరి, విజయవాడ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ఇప్పటివరకు 47 లక్షల మంది రైతుల ఖాతాలలో పెట్టుబడి సాయం జమ అయ్యింది. అయితే అన్నదాత సుఖీభవ లో తొలి విడత ఆర్థిక సహాయం అందని రైతులకు ప్రభుత్వం మరోమారు అవకాశం కల్పించిన విషయం



2 లో

## పక్కా ప్లాన్‌తోనే..

- మేడిపల్లి హత్య కేసులో సంచలన విషయాలు వెల్లడించిన డీసీపీ..

✍ జయభేరి, మేడిపల్లి :

మేడిపల్లి హత్య కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయిని పథకం ప్రకారమే అత్యంత కిరాతకంగా హత్య చేశాడని డీసీపీ పద్మజ వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని మాయం చేసేందుకు ముక్కలు ముక్కలుగా కోసి మూసీలో పడేశాడని తెలిపారు. మొత్తం బాడీని మాయం చేయాలని అనుకున్నప్పటికీ.. అంతలోనే భయపడటంతో పోలీసు



లకు దొరికిపోయాడని వివరించారు. మేడిపల్లి హత్య కేసు వివరాలను డీసీపీ పద్మజ వివరించారు. మహేందర్ రెడ్డి, స్వాతి ఇద్దరూ కులాంతర వివాహం చేసుకున్నారని తెలిపారు. పెళ్లయినప్పటి నుంచి దంపతుల మధ్య గొడవలు ఉండేవని పేర్కొన్నారు.

...మిగతాది 2 లో

## ఈ బిల్లుతో ప్రతిపక్షాలను టార్గెట్



తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజులపాటు జైలులో ఉంటే పీఎం, సీఎం సహా మంత్రులనూ పదవి నుంచి తొలగించే బిల్లుపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకులను వేధించడానికి, ప్రాంతీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావడానికి, ఆయా పార్టీల్లో తిరుగుబాటుకు ఆజ్యం పోసేందుకు మాత్రమే ఈ చట్టాన్ని కేంద్రం

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇక మీ సహాయం అవసరం లేదు

₹76,000 కోట్ల విలువైన సెమీకండక్టర్ పథకం 1.0 యొక్క నిధులు దాదాపు పూర్తిగా ఉపయోగించబడ్డాయని కార్యదర్శి కృష్ణన్ ధ్రువీకరించారు.
**నిధుల కేటాయింపు:** మొదటి దశలో, ₹65,000 కోట్లు సెమీకండక్టర్ ఉత్పత్తి ప్లాంట్‌లకు, ₹10,000 కోట్లు మొహాలీలోని సెమీకండక్టర్ ప్రయోగశాలకు, మరియు ₹1,000 కోట్లు డిజైన్‌లింక్డ్ ఇన్సెంటివ్ పథకానికి కేటాయించబడ్డాయి.
ఆర్థిక పరిస్థితి: ఈ నిధులలో, ఉత్పత్తి ప్లాంట్‌లకు మాత్రమే దాదాపు ₹63,000 కోట్లు ఇప్పటికే కేటాయించబడ్డాయి. దీనివల్ల, మిగిలిన నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. ఈ మిగిలిన నిధులతో మరో రెండు లేదా మూడు చిన్న పథకాలను మాత్రమే అమలు చేయగలమని కృష్ణన్ అన్నారు.
"ఈ సంవత్సరం చివరి నాటికి, భారతదేశంలో వాణిజ్యపరంగా తయారు చేయబడిన మొదటి చిప్‌లను మనం చూడవచ్చు. ప్రస్తుతం నిర్మించబడుతున్న కొన్ని ప్లాంట్ల నుండి అవి వస్తాయి. ఇది, సెమీకండక్టర్ రంగంలో భారతదేశం తన అడుగును చాలా స్పష్టంగా వేసింది అని నిర్ధారిస్తుంది" అని కృష్ణన్ తెలిపారు. ప్రస్తుతం, దాదాపు పది పథకాలకు ఆమోదం లభించింది మరియు అవి వివిధ దశలలో అమలు చేయబడుతున్నాయి.

**స్టార్టప్‌ల సహకారం**

భారతదేశం యొక్క సెమీకండక్టర్ రంగం యొక్క ప్రారంభ అభివృద్ధికి, చిప్ రూపకల్పనలో నిమగ్నమైన స్టార్టప్ సంస్థలు మరియు విద్యా సంస్థలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి.
**డిజైన్‌ఆధారిత ప్రోత్సాహం:** "సెమీకండక్టర్ రంగంలో ఉన్న స్టార్టప్‌లు ఎక్కువగా డిజైన్ విభాగంలో ఉన్నాయి. స్టార్టప్‌ల కోసం డిజైన్‌లింక్డ్ ఇన్సెంటివ్ పథకం చాలా విజయవంతమైంది. ఈ పథకం కింద దాదాపు 23 స్టార్టప్‌లకు ఆమోదం లభించింది" అని కృష్ణన్ అన్నారు.
**విద్యా సంస్థల భాగస్వామ్యం:** ప్రస్తుతం, దాదాపు 280 విద్యా సంస్థలు, 72 స్టార్టప్ సంస్థలు, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ యొక్క 'చిప్స్ టు స్టార్టప్స్' పథకం కింద అందించబడిన అధునాతన డిజైన్ పరికరాలను ఉపయోగిస్తున్నాయి. తదుపరి సెమీకండక్టర్ పథకం 2.0 కోసం ఒక ఫ్రేమ్‌వర్క్ తయారు చేయబడుతోందని, దానిని ముందుకు తీసుకువెళ్లడం గురించి ఆర్థిక మరియు ఇతర మంత్రిత్వ శాఖలతో చర్చలు జరుగుతున్నాయని కృష్ణన్ ఇంకా తెలిపారు. ఇప్పటివరకు భారతదేశం సెమీకండక్టర్ల విషయంలో ఎక్కువగా అమెరికాపై ఆధారపడింది. అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ ఉన్నప్పుడు, అమెరికాభారత్ మధ్య సెమీకండక్టర్ సంబంధాలు బలోపేతం అయ్యాయి. అమెరికా కంపెనీలైన మైక్రాన్ టెక్నాలజీ మరియు అప్లైడ్ మెటీరియల్స్ భారతదేశంలో సెమీకండక్టర్ అసెంబ్లీ మరియు పరీక్షా ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఎక్కువ పెట్టుబడి పెట్టాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్త సెమీకండక్టర్ సరఫరా గొలుసును వైవిధ్యపరచడానికి అమెరికా ఆసక్తి చూపింది. కానీ ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారతదేశం మరియు అమెరికా మధ్య సంబంధాలలో చీలిక రావడంతో సెమీకండక్టర్ ఉత్పత్తిలో భారతదేశం ఆసక్తి చూపి దానిలో విజయం కూడా సాధిస్తోంది. ఇకపై భారతదేశానికి అవసరమైన సెమీకండక్టర్లు, దేశీయంగానే ఉత్పత్తి చేయబడతాయి. ఇది అమెరికాకు ఒక పెద్ద దెబ్బ.

## భారత్ లేకుండా ఏమీ చేయలేరు

భారతదేశానికి వ్యతిరేకమైన వాణిజ్య విధానాలు, అమెరికా యొక్క దీర్ఘకాల ప్రయోజనాలకు హాని కలిగిస్తాయని నిక్కీ హేలీ స్పష్టం చేశారు. భారతదేశంతో సంబంధాలు తెంచుకోవడం అంటే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం యొక్క పెరుగుతున్న శక్తిని విస్మరించడమే. భారతదేశం యొక్క శక్తి పెరిగితేనే, ప్రపంచవ్యాప్త సంస్కరణలను మార్చగలమని, చైనా యొక్క ఆగడాలను అరికట్టగలమని కూడా ఆమె సూచించారు.
భారతదేశాన్ని మరియు చైనాను ఒకే వర్గంలో ఉంచకూడదని హేలీ గట్టిగా చెప్పారు. భారతదేశాన్ని ఒక మిత్రదేశంగా కాకుండా, శత్రువుగా భావించడం ఒక పెద్ద పొరపాటు అని, ఇది నివారించదగిన ముప్పు అని కూడా ఆమె హెచ్చరించారు. కమ్యూనిస్ట్ నియంత్రణలో ఉన్న చైనా యొక్క వృద్ధి, స్వాతంత్ర్య ప్రపంచానికి ఒక ముప్పు. కానీ, ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం యొక్క వృద్ధి స్వాతంత్ర్య ప్రపంచానికి ఎప్పుడూ ముప్పు కాదు అని ఆమె స్పష్టంగా చెప్పారు.
ప్రస్తుత సంబంధాల సమస్యను పరిష్కరించడానికి, అధ్యక్షుడు ట్రంప్ వెంటనే ప్రధాని నరేంద్ర మోడీతో ప్రత్యక్షంగా చర్చలు జరపాలని నిక్కీ హేలీ నొక్కి చెప్పారు. ఘర్షణ వైఖరిని విడిచిపెట్టి, చర్చల ద్వారా రష్యా నుండి చమురు కొనుగోలు వంటి విషయాలలో ఒక పరిష్కారాన్ని కనుగొనాలని కూడా ఆమె అన్నారు. భారతదేశం యొక్క పెరుగుతున్న రక్షణ సామర్థ్యాలు మరియు మధ్య ప్రాచ్యంలో దాని భాగస్వామ్యం ఆ ప్రాంతాన్ని స్థిరపరచడానికి అవసరమని, అది అమెరికాకు కూడా ప్రయోజనం చేకూరుస్తుందని ఆమె తెలిపారు.
భారతదేశం మరియు అమెరికా మధ్య ప్రస్తుత విభేదం కొనసాగితే, అది అమెరికాకు ఒక పెద్ద పెను విపత్తుగా మారుతుందని నిక్కీ హేలీ తీవ్రంగా హెచ్చరించారు. ఈ పరిస్థితి రెండు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీయడమే కాకుండా, భారతదేశం మరియు అమెరికాను ఒకరిపై ఒకరు ఉపయోగించుకోవడానికి చైనాకు ఒక అవకాశాన్ని కూడా కల్పిస్తుందని ఆమె అన్నారు. ఆసియాలో చైనా ఆధిపత్యాన్ని నియంత్రించగల ఏకైక దేశంగా భారతదేశం ఉన్న నేపథ్యంలో, రెండు దేశాల సంబంధాలలో విభేదం ఏర్పడటం 25 సంవత్సరాల దౌత్య ప్రయత్నాలను నాశనం చేస్తుందని కూడా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

## ఈ బిల్లుతో ప్రతిపక్షాలను టార్గెట్

తీసుకువచ్చిందని ఆరోపించారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఎస్పీ చీఫ్.. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితం. ఎన్నికల సమయంలో బీజేపీ దొంగ ఓట్ల అంశంపై చర్చ జరగకుండా దృష్టి మళ్లించేందుకే ఉద్దేశపూర్వకంగా ఈ బిల్లును తీసుకువచ్చారు. ప్రత్యర్థులను అణచివేయడానికి చట్టపరమైన చర్యలను ఉపయోగిస్తూనే, అధికార పార్టీ తన సొంత నాయకులపై ఉన్న క్రిమినల్ కేసులను కొట్టి వేస్తోందని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కి ఇలాంటి ఒకరోజు వస్తుందని ముందే తెలుసు, అందుకే ఆయనపై ఉన్న కేసులు ఉపసంహరించుకున్నారు. ఈ బిల్లును తీసుకువచ్చిన వారే అనేక చోట్ల తమపై తప్పుడు కేసులు నమోదు చేసినట్టు అంగీకరించారు. అలాంటప్పుడు వారిని తప్పుగా ఇరికించగలిగితే, రేపు మరొకరిని కూడా ఇరికించవచ్చని అఖిలేష్ యాదవ్ అన్నారు. ఇదే సమయంలో తమ పార్టీ నేతలు మొహమ్మద్ అజం ఖాన్, మాజీ మంత్రి గాయత్రి ప్రజాపతి, ఎమ్మెల్యే ఇర్ఫాన్ సోలంకి, మాజీ ఎంపీ రమాకాంత్ యాదవ్‌ల అరెస్ట్ అయిన సందర్భాలను ఉదహరించారు. మా పార్టీ నేతలను సంవత్సరాల తరబడి జైలుకు ఎలా పంపుతున్నారో చూడవచ్చు. ఇది అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని వెల్లడించారు.

## పక్కా ప్లాన్‌తోనే..

చిన్న చిన్న విషయాలకే గొడవ పడేవాళ్లని.. ఈ నెల 22న కూడా ఇలాగే గొడవపడ్డారని చెప్పారు. ' గతంలో స్వాతికి అబార్షన్ చేయించాడని ఆమె తెలిపారు. ఇప్పుడు మళ్లీ గర్భవతి కావడంతో మెడికల్ చెకప్‌లకు తీసుకెళ్లమని స్వాతి అడిగింది. ఈ క్రమంలోనే మొదలైన గొడవ పెద్దగా మారడంతో ఆమెను చంపేయాలని నిర్ణయించుకున్నాడు. ఇంట్లో ఉన్న భార్యను గొంతు నులిమి చంపాడు. ' అని డీసీపీ తెలిపారు. పథకం ప్రకారమే భార్య స్వాతిని మహేందర్ రెడ్డి హత్య చేశాడని డీసీపీ పద్మజా రెడ్డి తెలిపారు. స్వాతి మృతదేహాన్ని మాయం చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేశాడని పేర్కొన్నారు. బాడీని ఒక్కసారిగా తరలించడం వీలుకాక ముక్కలుగా చేశాడని తెలిపారు. ముందుగానే బోడుప్పల్‌లో కొన్న హాక్సా బ్లేడ్‌తో మృతదేహాన్ని ముక్కలుగా కోశాడని చెప్పారు. తల, కాళ్లు, చేతులు కవర్లలో పెట్టి విడతల వారీగా బయటపడేశాడని తెలిపారు. మొత్తం బాడీ మాయం చేయాలని మహేందర్ రెడ్డి ప్లాన్ చేశాడు.. కానీ అంతలోనే భయపడ్డాడని చెప్పారు. మూడుసార్లు మూసీకి వెళ్లి వచ్చిన తర్వాత మహేందర్ రెడ్డి తన చెల్లికి కాల్ చేశాడని.. తన భార్య కనిపించడం లేదని ఆమెకు చెప్పాడని అన్నారు. మహేందర్ రెడ్డి ఫోన్ చేసిన వెంటనే అతడి బావ ఇంటికి వచ్చాడని చెప్పారు. మహేందర్ రెడ్డి బావకు అనుమానం వచ్చిందని తెలిపారు. అతని సూచన మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కంప్లయింట్ ఇచ్చి, ఏం తెలియనట్టు నటిద్దామని మహేందర్ రెడ్డి ట్రై చేశాడని పేర్కొన్నారు. కానీ మా ఇన్‌స్పెక్టర్ ఏదో జరిగి ఉంటుందని అనుమానించాడని తెలిపారు. అందుకే మహేందర్ రెడ్డిని వెంట పెట్టుకుని ఇంటికి వెళ్లాడని చెప్పారు. ఇంట్లో తల, కాళ్లు, చేతులు లేని మృతదేహం గుర్తించామని తెలిపారు. మొండానికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మిగిలిన శరీర భాగాల కోసం మూసీలో గాలిస్తున్నామని తెలిపారు. కీలక ఆధారాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామని పేర్కొన్నారు.

# పోలీసు కస్టడీలోకి వెళ్లితే రాజీనామా చేయాలి

**కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లులోక్‌సభలో దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు రభస చేశాయి. నేరారోపణలు ఎదుర్కొంటూ రిమాండ్‌లో ఉండేవారు.. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో కొనసాగరాదంటూ ప్రభుత్వం కొత్త బిల్లును పార్లమెంట్ ముందుకు తెచ్చింది. పోలీసు కస్టడీలోకి వెళ్లిన 30రోజుల్లో రాజీనామా చేయాలి.. లేకపోతే పదవి దానంతట అదే పోతుందన్నది కొత్త బిల్లు ముఖ్యాంశముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే.. తీవ్రమైన అవినీతి, ఇతర నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు.. 30 రోజుల కంటే ఎక్కువగా పోలీసు కస్టడీలో ఉంటే ఆ మరుసటి రోజు నుంచి వారి పదవి ఉండదు.**

ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులందరికీ ఈ నిబంధన వర్తింపచేయనున్నారు. 5 ఏళ్ల కంటే ఎక్కువ శిక్ష పడే నేరారోణలు కలిగిన వారందరికీ ఈ నిబంధన వర్తింప చేయాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. దీనిపైనే ఇండియా అలయెన్స్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది.నేరం నిరూపణ అయ్యే వరకూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతివ్యక్తి అనుమానితుడు మాత్రమే.. నేరారోణపులు ఎదుర్కొంటున్న వ్యక్తికి నిష్పాక్షికమైన విచారణ కోరుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఆర్టికల్ 21లో ఇది ఓ భాగం. కానీ ఈ కొత్త బిల్లు నేరు నిరూపణ, శిక్ష లేకుండానే... కేవలం ఆరోపణల మీద ఆరెస్ట్ అయినా సరే... పదవి వదులుకోవాలని కొత్త బిల్లులో ప్రతిపాదించారు. ఆర్టికల్ 21 ప్రతివ్యక్తికీ జీవించే హక్కును, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని కల్పించింది. నేరారోపణలు ఉంటే ఫెయిర్ ట్రయల్ పొందే హక్కు కల్పించింది. అలాగే ఆర్టికల్ 14 చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానులే అని చెబుతోంది. ఇప్పుడు తీసుకొచ్చే రాజ్యాంగ సవరణతో ఈ ప్రాథమిక హక్కులకే భంగం కలుగుతుందని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.ప్రస్తుతం ఉన్న వెసులుబాటు.. అనేక సమస్యలకు కారణం అవుతోందని కేంద్రం చెబుతోంది.ఓ ముఖ్యమంత్రి జైలుకు వెళితే.. పరిపాలన అంతా కుంటుపడుతుంది. సీఎం జైలులో ఉంటే కేబినెట్ సమావేశాలు జరగవు. ఫైళ్లు ముందుకెళ్లవు. శాసన వ్యవహారాల్లో పాల్గొనలేరు.ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మంత్రివర్గం సమిష్టిగా బాధ్యత వహిస్తుందని రాజ్యాంగం చెబుతోంది. కానీ ఇలా నిర్బంధంలో ఉన్న వారు చేసే పనులు రాజ్యాంగ పరంగా నైతికమేనా అన్న ప్రశ్న తలెత్తుతుంది.తీవ్రమైన నేరాలు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారు అత్యున్నత పదవుల్లో కొనసాగితే.. అవన్నీ సాధారణం అనే భావన పెరిగిపోతుంది. ఇంతటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వ్యవస్థలను నడిపిస్తుంటే ప్రజల్లో ఆ సంస్థల పట్ల విశ్వాసం దెబ్బతింటుంది.ఇప్పుడు ప్రతిపాదించిన బిల్లు చట్టరూపంలోకి వస్తే..నెలరోజులకు మించి కళంకితులు పదవుల్లో ఉండే అవకాశం లేదు. దీనిని రాష్ట్ర, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులతో పాటు.. ప్రధానిని కూడా దీని పరిధిలోకి తీసుకొచ్చామని కేంద్రం చెబుతోంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 ప్రధాని నియామకం, మంత్రిమండలి గురించి చెబుతుంది. మంత్రిమండలిలో అనర్హతపై చర్చించే ఆర్టికల్ 75, క్లాజ్ 5కు ఇప్పుడు సవరణ ప్రతిపాదించారు. దీని ప్రకారం క్లాజ్ 5A చేరుస్తారు. ప్రతిపాదిత బిల్లులో కేంద్రమంత్రి వర్గంలోని సభ్యుడు నేరారోపణల కారణంగా ఐదు సంవత్సరాలకు పైబడి శిక్ష పడే నేరంలో నెలరోజుల పాటు కస్టడీలో ఉంటే... ప్రధాని సిఫారసుతో అతన్ని 31 వరోజు రాష్ట్రపతి తొలగించాలి.



**ఆర్టికల్ 164 లోని ముఖ్యమంత్రి నియామకానికి సంబంధించి 4వ క్లాజ్‌కు అదనంగా 4A జతపరుస్తారు. దీని ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర మంత్రులను ముఖ్యమంత్రి సిఫారసుతో గవర్నర్ 31వ రోజు తొలగిస్తారు. అలాగే ఈ విధమైన ఆరోపణలు ఎదుర్కొనే ముఖ్యమంత్రి నెలరోజులలోపు రాజీనామా చేయకపోతే.. 31వ రోజు నుంచి సీఎంగా పరిగణించరు.**

ఇదే పరిణామాలతో ప్రధానమంత్రి ఐదేళ్ల పైబడి శిక్ష పడే నేరారోణపణలు ఎదుర్కొంటూ.. 30 రోజులకు పైబడి కస్టడీలో ఉన్నట్లైతే.. ఆయన స్వయంగా రాజీనామా చేయాలి. లేనిపక్షంలో 31వరోజు నుంచే ప్రధాని పదవి ఉండదు. ఆర్టికల్ 164 లోని ముఖ్యమంత్రి నియామకానికి సంబంధించి 4వ క్లాజ్‌కు అదనంగా 4A జతపరుస్తారు. దీని ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర మంత్రులను ముఖ్యమంత్రి సిఫారసుతో గవర్నర్ 31వ రోజు తొలగిస్తారు. అలాగే ఈ విధమైన ఆరోపణలు ఎదుర్కొనే ముఖ్యమంత్రి నెలరోజులలోపు రాజీనామా చేయకపోతే.. 31వ రోజు నుంచి సీఎంగా పరిగణించరు.ఇదే పద్ధతిలో ఆర్టికల్ 239AAలో 5వ క్లాజ్ ను సవరించి ఢిల్లీ ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులకు ఇదే వర్తింపచేస్తారుచూడటానికి నైతిక స్ఫూర్తితో .. పాలనా వ్యవస్థలను సంస్కరించేందుకు తెచ్చిన గొప్ప సంస్కరణగా ఇది కనబడుతున్నా.. దీనిపై పెద్ద రాజకీయం ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. అందుకే వాళ్లు ఆ స్థాయిలో దీనిని వ్యతిరేకించారు. ప్రతిపక్షాల గొడవకు పార్లమెంట్‌లోకి మార్షల్స్ రావలసి వచ్చింది. బిల్లును చించి... హోంమంత్రిపైకి కూడా విసిరారు. ఇంత తీవ్రంగా వాళ్లు వ్యతిరేకించడానికి కారణం కూడా ఉంది.ఇది ప్రతిపక్షాలను అణగదొక్కే ఉద్దేశ్యంతో తెచ్చిన బిల్లు అని ఆ పార్టీలు అంటున్నాయి. అధికార పక్షం ఏదైనా రాష్ట్రంలో అధికారంలోకి రావడం సాధ్యం కాకపోతే.. ఈ చట్టాన్ని అడ్డు పెట్టుకుని సీఎంలను మార్చేస్తారు.అరెస్టు అయిన వారు నేరస్తులు కాదు. నేరం నిరూపితం అయ్యే వరకూ నిందితులు అంతా నిర్దోషులే. 30రోజుల్లో ఆటోమేటిక్‌గా పదవి నుంచి తొలగించడం అంటే నేరం చేయకుండానే శిక్ష విధించడంకేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ పేట్రేగిపోతాయి. ఇప్పటికే.. వాటిని రాజకీయాల కోసం వాడుతున్నారన్న విమర్శలున్నాయి. ఈ చట్టం వస్తే.. అది మరో రాజకీయ అస్త్రం అవుతుంది.ప్రభుత్వాలను అస్థిర పరచడం కోసం.. ఈ ఏజన్సీల ద్వారా అరెస్టులు చేసి రిమాండ్‌కు పంపుతారు. ఈలోగా ప్రభుత్వాలను మార్చేస్తారు.

## పంచాయతీ ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్..!

ఈ సమావేశంలో ప్రధాన అజెండా రాబోయే స్థానిక ఎన్నికల గురించే మాట్లాడుకున్నారు. హైకోర్టు ఇచ్చిన గడువు కారణంగా సెప్టెంబర్ లోపలే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం ఇంకా పరిష్కారం కానందున ఇది ఎన్నికల వ్యూహంలో కీలకంగా మారింది. కాంగ్రెస్ శాసన సభలో ఎక్కువమంది నాయకులు బీసీ వర్గాల మద్దతు పొందడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దీనికి అనుగుణంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, 'రిజర్వేషన్ల సమస్య తీరికలేదన్నా, పార్టీ స్థాయిలో అయినా 42 శాతం సీట్లు బీసీలకే కేటాయించి ఎన్నికల్లోకి వెళ్ళాలి' అని అభిప్రాయపడ్డారు. అంటే పార్ట తరఫున ఈ రిజర్వేషన్లను బీసీలకు కల్పించనున్నారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే కాంగ్రెస్‌కు రాజకీయంగా రెండు లాభాలు ఉంటాయని విశ్లేషకులు అంటున్నారు. మొదటిగా.. బీసీ వర్గాల విశ్వాసం గెలుచుకోవచ్చు. రెండవది.. ప్రతిపక్ష పార్టీలపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంటుంది. మరోవైపు.. ఇది సులభం కాదని కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎందుకంటే రిజర్వేషన్ల అమలులో చట్టపరమైన సమస్యలు, కేంద్రం నుండి అనుమతులు వంటి అడ్డంకులు ఉండొచ్చు.
హైకోర్టు గడువు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఎన్నికలు తప్పనిసరి కావడంతో.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లపై స్పష్టమైన భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ వేదికల్లో బీసీల అభ్యున్నతే తమ లక్ష్యం అని చెబుతున్నారు. ఈ సందర్భంలో తీసుకున్న నిర్ణయాలు, అమలు విధానం, చివరికి వచ్చే ఎన్నికల ఫలితాలపై పెద్ద ప్రభావం చూపుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తం మీద.. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశం అనేది కీలకం కానుంది. అంతే కాకుండా.. ఇదే అంశం రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై గణనీయమైన ప్రభావం చూపించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ పీఏసీ సమావేశంలోనే పెండింగ్ కమిటీల ఏర్పాటుపై చర్చ జరిగింది. ఏఐసీసీ ఆదేశాల మేరకు "ఓటు చోరీగద్దీ ఛోడ్" ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి లోగోను కూడా ఆవిష్కరించారు. యూరియా కొరతపై భాజపా, భారత రాష్ట్ర సమితి చేస్తున్న రాజకీయాలు చర్చకు వచ్చాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వ్యూహాలపై సమాలోచనలు జరిగాయి.

## హైడ్రా పేరుతో ప్రభుత్వం అరాచకం

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ కాంగ్రెస్ పార్టీ 20 నెలల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేసీఆర్, కేటీఆర్‌లపై కేసులు నమోదు చేయడం తప్పా అంతకు మించి చేసిందేమి లేదని వ్యంగ్యంగా అన్నారు. సొంత ఆస్తులు, భూములు పెంచుకోవటానికే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మడత పెట్టి కొట్టే రోజులు త్వరలోనే వస్తాయని ఆయన జోస్యం చెప్పారు. కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే పార్టీని వీడినా.. శేరిలింగంపల్లిలోని కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్ వైపే నిలబడ్డారని హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో అరాచకం చేస్తుందని మండిపడ్డారు. దుర్గం చెరువులోని సీఎం రేవంత్ సోదరుడి ఇల్లు కూల్చే దమ్ము ఉందా? అంటూ హైడ్రాకు కేటీఆర్ సవాల్ విసిరారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ విషయం అనేక ఎన్నికల్లో రుజువైందని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్‌ను అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. హైదరాబాద్ నగరాన్ని తెలంగాణకు గుండెకాయగా కేసీఆర్ చేశారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సన్నాసి పనుల వలన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా.. కాంగ్రెస్ నాయకుల దందాలకే పని కొస్తుందని విమర్శించారు. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద ఆర్ ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారంటూ స్వయంగా ప్రధాని మోదీ ఆరోపించిన విషయాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. రైతు బంధు, ఆసరా పెన్షన్లు సమర్థవంతంగా అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఇన్నోవేషన్స్, స్టార్టప్ లకు తెలంగాణ సరైన వేదిక

✍ జయభేరి, హైదరాబాద్ :



లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ విభాగంలో తెలంగాణ హబ్ గా ఎదిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తయారీ రంగం నుంచి ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను మారుస్తున్నామని చెప్పారు. ఇవాళ హైదరాబాద్ లోని ఏఐజీ హాస్పిటల్ లో వైద్యపరికరాల తయారీలో స్వయం ప్రతిపత్తే లక్ష్యంగా జరుగుతున్న బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025 లో పాల్గొన్న సీఎం.. ఈ సందర్భంగా 'ఇన్నోవేటింగ్ ఫర్ భారత్ ది బయోడిజైన్' బ్లూ ప్రింట్ ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు కనిపిస్తున్నాయని పన్నులు, యుద్ధాలు, వాణిజ్యపరమైన అడ్డంకులు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమయంలో ఆవిష్కరణలు చేయడానికి స్టార్టప్ లు ప్రారంభించడానికి సరైన వేదిక తెలంగాణ అని చెప్పారు. డేటా గోప్యతను పాటిస్తూనే ఇక్కడి ప్రజల వైద్య సహాయం కోసం అవసరమైన పరిశోధనలు నిర్వహించేలా మెడికల్ డేటాను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ, కార్పొరేషన్లు, విద్యా సంస్థలు, రీసెర్చ్ సెంటర్స్ తో అనుసంధానం చేస్తామని చెప్పారు. మా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 అనే ప్రయాణాన్ని ప్రారంభించిందని సీఎం చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ అవతరించబోతున్నదని అన్నారు. దేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకునే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాధించడంలో వైద్య పరికరాలు, మెడ్‌టెక్ కీలకమైనవని.. ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్, మెడ్‌టెక్ వంటివి హైదరాబాద్ లో అత్యంత కీలకమైనవని చెప్పారు. సుల్తాన్ పూర్ లో 302 ఎకరాల్లో దేశంలోనే పెద్ద మెడికల్ డివైజ్ పార్క్ ఏర్పాటు చేశామని ఇప్పటికే 60కి పైగా కంపెనీలు సుల్తాన్ పూర్ లో ఉన్నాయన్నారు. ఈ పార్క్ లో పరిశోధన, పరీక్ష, తయారీ కోసం ఉత్తమ మౌలిక సదుపాయాలను అందిస్తున్నామన్నారు. డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయని స్థానిక స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు గ్లోబల్ కంపెనీలతో పాటు కలిసి పనిచేస్తున్నాయన్నారు. చాలా ఏళ్లుగా మన మేథస్సుని ఇతర దేశాల ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. ఇప్పుడు మన ప్రజల మంచి కోసం పనిచేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇందుకోసం మా ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని అవసరమైన సహకారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు.

# ఓటు చోరీ చేసి భాజపా అధికారంలోకి వచ్చింది

- మేడ్చల్ పట్టణంలో జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం
- రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి



**జయభేరి, మేడ్చల్ :**

దేశంలో భారతీయ జనతా పార్టీ ఓటు చోరీ చేసి అధికారంలోకి వచ్చిందని ప్రజల హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటానికి మద్దతు తెలిపి ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో పౌరుల ప్రాథమిక హక్కు ఓటు చోరీ చేసి భాజపా అధికారంలోకి వచ్చిందని, ఓటు చోరీ దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీహార్ లో రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోరీకి మద్దతుగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తూ 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని కానీ కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కొర్రీలు పెడుతుందన్నారు. రాష్ట్రంలో పదేళ్ల పాలన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అధ్వర్యంలో ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటు చోరీ పై నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ఓటు చోరీ పై అవగాహన కల్పించేందుకు ఐదు వాహనాలతో డిజిటల్ స్క్రీన్ లతో ప్రత్యేకంగా కేటాయించడం అభినందనీయమన్నారు. అంతకుముందు నూతన జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే లు మలిపెద్ది సుదీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నర్సింహులు, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, కొలను హనుమంత రెడ్డి, భూపతి రెడ్డి, ఆయా నియోజకవర్గ ఇంచార్జీలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## శంకర తనయా వినాయక శరణు శరణు

- ఎడ్ల పండరి నాథ్ (వ్యాసకర్త) బీజేపీ భాగ్యనగర్ జిల్లా ప్రధానకార్యదర్శి



**జయభేరి, హైదరాబాద్ :**

భారతీయులు జరిపే అన్ని పండుగలలోనూ అత్యంత ప్రాముఖ్యమైనది వినాయక చవితి. ఇది జీవచైతన్యానికి, ఇచ్చా క్రియాశక్తుల సంయమనానికి సంకేతం. భాద్రపద శుద్ధ చవితి వినాయకుడు ఆవిర్భవించిన పవిత్ర దినం. ఆ రోజు పూజాపీఠం సిద్ధం చేసి ప్రతిమను ప్రతిష్టించి గణేషుడిని స్తుతించి 21 రకాల పత్రితో పూజించడం ఆనవాయితీ. విఘ్నపతి కి ఇష్టమైన పదార్థాలు నివేదించడం వ్రత కథ చదవడం సంప్రదాయం. " గణపతి పూజ సులభం ఫలం అధికమని భక్తుల విశ్వాసం".

వినాయక స్వామి మంగళాకారుడు లోకాల్ని పీడించే దుష్ట శక్తుల సంహారం కొరకు పార్వతి పరమేశ్వరుల చే సృష్టి గావించ బడినవాడు. దేహాన్ని తల్లి శిరస్సు తండ్రి ప్రసాదించగా ఉద్భవించిన స్వామి ఈ గజాననుడు ఆయన ప్రథమ దేవుడు, సద్గుణ గుణాలకు అధిపతి విశ్వాన్ని అదేశించ గల నాయకుడు లోకంలో సామరస్య భావానికి అంకురార్పణ చేసిన నాయకుడు , చైతన్యప్రదాత, ప్రణవ స్వరూపుడు జ్ఞానశక్తి స్వరూపం. సమస్త విద్యలకు ఆదిముల ఆచార్యుడు, మహాభారతం రచనలో వ్యాస మహర్షి చెప్పే సంఘటలనన్ని అర్థం చేసుకుంటూ ఆపకుండా రాసి పెట్టిన ఘనత గణనాథునిది. గణపతి యజ్ఞోపవీతం పాము, వాహనం ఎలుక, పాము ఎలుక సహజముగా శత్రువులు కానీ గణపతి దగ్గర అవి వైరం లేకుండా గడుపుతున్నాయి. పతంజలి మహర్షి యోగ సూత్రం లో సహజ వైరం లో ఉన్న ప్రాణులు ఏ దేవుని సన్నిధిలో వైరం లేకుండా ఉంటాయో ఆ దేవుణ్ణి పూజించడం వల్ల యోగ సిద్ధి కలుగుతుందని స్పష్టం చేశారు అందుకే కార్యసిద్ధి, యోగసిద్ధి, జ్ఞానసిద్ధి పొందాలంటే వినా యకుడిని శరణు వేడాలి.

వినాయకుడిని ఆరాధించి విశేష ఫలితాలను పొందిన ఉదంతాలు ఏన్నో ఉన్నాయి అవి ఏంటంటే, కృష్ణ భగవానుడి సలహా మేరకు కుచేలుడు వినాయక వ్రతం చేసి దారిద్ర్యం నుండి విముక్తి పొందారు. లంబోదరపూజ అపనిందలు నుండి శ్రీకృష్ణుడిని కాపాడింది. వారధి కట్టే ముందు శ్రీరాముడు విఘ్న నాథున్ని ప్రార్థించి రావణుడి పై విజయం సాధించాడు. క్షీర సాగర మథనంలో అమృతం కోసం కూడా దేవతలు వినాయకుడిని పూజించారు. వనవాసం పూర్తి అయినాక పాండవులు వినాయకుడిని పూజించి కురుక్షేత్ర సంగ్రామంలో విజయం సాధించారు.

**ఈ లాంటి కథనాలు కోకొల్లలు.**

ఆది పూజలు అందుకొనే దేవుడు, ఉరువాడ కొలువై ఉండ్రాళ్ళు స్వీకరించే బొజ్జ గణపయ్య. మనలో ధైర్యాన్ని స్ఫూర్తిని నింపే ఏకదంతుడు.. భక్తుల మొరను ఆలకించి ఆశీర్వ దించడానికి మండపాలకు వస్తున్న శంకర తనయుడి కి శరణు శరణు..

## నిరుద్యోగ యువత కలలు కష్టాలు.. కఠిన జీవన యాత్ర

**జయభేరి, హన్మకొండ :**





**సోరుపాక అనిల్ కుమార్**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

విద్య అంటే వెలుగు అని మనం తరతరాలుగా నమ్ముతూ వచ్చాము. చదువుకున్నవాడికి ఉద్యోగం వస్తుంది, గౌరవం వస్తుంది, కుటుంబానికి సంతోషం వస్తుందని ప్రతి ఇంటిలోనూ తల్లిదండ్రులు కలలు కంటారు. కానీ ఈ కాలంలో ఆ కలలు చాలావరకు చీకటిలో కలిసిపోతున్నాయి. చదువుకున్నా కూడా ఉద్యోగం దొరకని పరిస్థితి ప్రతి ఇంటి గడపను తట్టిపోతుంది. ఒకవైపు డిగ్రీలు, పీజీలు, ఎంబీఏలు, ఇంజినీరింగ్, మెడిసిన్, పీహెచ్.డీలు పూర్తిచేసిన యువత ఉత్సాహంగా బయటకు వస్తుంటే, మరోవైపు వారికి తగిన అవకాశాలు లేక నిరుద్యోగుల బాటలో నడవాల్సిన పరిస్థితి వస్తోంది. ఈ సమస్య వ్యక్తిగతంగా ఒకరి జీవితాన్ని మాత్రమే కాదు, మొత్తం దేశ ఆర్థికవ్యవస్థను, సమాజాన్ని కూడా కుదిపేస్తోంది.

మన దేశంలో చదువుకున్న నిరుద్యోగం అనే సమస్య పెరుగుతూ పోతోంది. ప్రతి సంవత్సరం వేలాది కాలేజీల్లో లక్షలాది మంది విద్యార్థులు డిగ్రీలు పూర్తిచేస్తారు. కానీ ఆ విద్యార్హతలకు సరిపడే ఉద్యోగాలు మాత్రం అంత వేగంగా పెరగడం లేదు. ఫలితంగా, ఒక్కొక్క పరీక్షకు లక్షలాది మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఉద్యోగం అంటే ఇప్పుడు కేవలం ఒక అవకాశం మాత్రమే కాదు, జీవితమే అన్నట్లుగా మారింది. ఏదో ఒక ఉద్యోగం దొరుకుతుందని ఆశిస్తూ యువత సంవత్సరాల తరబడి పోటీ పరీక్షల బాట పట్టి కాలాన్ని వృథా చేసుకుంటున్నారు. కొందరికి అవకాశాలు రాకపోవడంతో మానసిక సమస్యలు వస్తున్నాయి. తల్లిదండ్రుల కష్టాలతో చదివినా, చివరికి ఉపాధి లేకపోవడం వారి జీవితాలను దెబ్బతీస్తోంది.

విద్యార్థులలో ఉన్నత విద్యపై ఆకర్షణ ఎక్కువైపోతోంది. కానీ ఆ చదువుకు తగ్గ అవకాశాలు లేవు. ప్రభుత్వ ఉద్యోగాలకోసం నోటిఫికేషన్లు ఆలస్యంగా వస్తున్నాయి. వచ్చినా కోర్టు కేసులు, రాజకీయ జోక్యాలు అడ్డంకులవుతున్నాయి. ప్రైవేట్ రంగంలో పరిస్థితి అంతా బాగోలేదు. అధిక పని గంటలు, తక్కువ జీతాలు, భద్రతలేని ఉద్యోగాలు యువతను మరింత నిరాశలోకి నెడుతున్నాయి. చదువుకున్నవారు పెద్ద కలలు కనుగానీ, వాస్తవం మాత్రం తక్కువ వేతనం ఇచ్చే చిన్న ఉద్యోగం కూడా దొరకకపోవడం. ఈ లోటు వల్ల సమాజంలో అసంతృప్తి పెరుగుతోంది.

ఇక కుటుంబాలపై ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. పిల్లలకు మంచి భవిష్యత్తు కోసం అప్పులు చేసి చదివించిన తల్లిదండ్రులు, చివరికి వారు నిరుద్యోగులుగా మిగలడం చూసి విసిగిపోతున్నారు. యువతలో నిరాశ పెరుగుతోంది. ఆత్మవిశ్వాసం కోల్పోతున్నారు. కొందరు ఆత్మహత్యల దాకా వెళ్తున్నారు. ఇది కేవలం ఒకరి దురదృష్టం కాదు, సమాజం మొత్తం భరించాల్సిన నష్టం. చదువుకున్న నిరుద్యోగుల సంఖ్య పెరగడం వల్ల నేరాలు పెరగడం, మద్యపాన అలవాట్లు పెరగడం, నిరసనలు, ఆందోళనలు పెరగడం సహజమైపోతున్నాయి. చదువుకున్న నిరుద్యోగం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటోంది. ఎందుకంటే విద్యపై పెట్టిన కోట్ల రూపాయల పెట్టుబడి వృథా అవుతోంది. చదివిన వారు పని చేయకపోవడంతో దేశ ఆదాయం పెరగడం లేదు. మానవ వనరులు వృథా అవుతున్నాయి. దేశం ముందుకు సాగాలంటే, చదువుకున్నవారి శక్తిని సద్వినియోగం చేసుకోవాలి. లేకపోతే విద్య ఉన్నా పనిలేని పరిస్థితి దేశాన్ని వెనక్కి నెడుతుంది.

ఈ సమస్యకు పరిష్కారం సాధ్యం కాదు అనుకోవడం తప్పు. సరైన దిశలో కృషి చేస్తే మార్పు వస్తుంది. ప్రభుత్వం కొత్త రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. సాంకేతికత, గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఆరోగ్య రంగాల్లో అవకాశాలు సృష్టించాలి. చదువుకున్న యువతకు ప్రాక్టికల్ నైపుణ్యాలు నేర్పించాలి. పుస్తకాలపైనే ఆధారపడకుండా, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించాలి. స్వయం ఉపాధిని ప్రోత్సహించాలి. స్టార్టప్‌లకు సాయం చేయాలి. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో అవినీతి, రాజకీయ జోక్యాన్ని తొలగించాలి. పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా నియామకాలు జరగాలి. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు పెంచాలి. పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామాల్లో కూడా అవకాశాలు పెంచితే సమస్య కొంతవరకు తగ్గుతుంది.

చదువుకున్న నిరుద్యోగం అనేది ఒక మౌన తుఫాను లాంటిది. బయటకు అంతగా కనిపించకపోయినా, లోపల యువత జీవితాలను, కుటుంబాల కలలను చెదరగొడుతోంది. ఈ సమస్యను సమాజం గమనించాలి. ప్రభుత్వం గంభీరంగా తీసుకోవాలి. యువత నిరాశలో మునిగిపోకుండా, వారికి ఆశ కలిగించే మార్గాలను చూపాలి. ఎందుకంటే ఈ దేశానికి అతి పెద్ద ఆస్తి యువత. వారిని నిరుద్యోగులుగా వదిలేస్తే, అది దేశానికి నష్టమే. చదువు, ఉపాధి, అభివృద్ధి అనే త్రివేణి కలిసినప్పుడే ఈ దేశం నిజమైన ప్రగతి సాధిస్తుంది.

## రాజీనామాకు సిద్ధమవుతున్న ఫిరాయింపు ఎమ్మెల్యేలు



గులాబీ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్లోకి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలకు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ఆ నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసే పరిస్థితి నెలకొంది. అనర్హత వేటుకు ముందే రాజీనామా చేసేందుకు ఆ నలుగురు ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నారట. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ అలాగే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ నలుగురు ఎమ్మెల్యేలపై... స్పీకర్ వేటు వేసే ఛాన్సులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే స్పీకర్ వేటు వేయకంటే ముందే తామే రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నారట. ఒకవేళ వీళ్ళు రాజీనామా చేస్తే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తో పాటు ఎన్నిక వచ్చే ఛాన్స్ ఉంటుంది.

లేకపోతే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత రాజీనామా చేసే ఛాన్స్ ఉందట.



## బీసీ వ్యతిరేకమైన రెండు పార్టీల దుర్మార్గాలు

**జయభేరి, హైదరాబాద్ :**

బిసి యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర కమిటీ కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో తెలంగాణ అధ్యక్షుడు ఐత గోనీ రాఘవేంద్ర మాట్లాడుతూ.. అధికారంలోకి వస్తే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ఇవ్వకుండా కుంటి సాకులు చెప్పుతు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. బీసీ సమాజాన్ని ఉద్ధరిస్తామని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ బీసీల పట్ల తన కుటిల తత్వాన్ని, మోసపూరిత వైఖరిని రుజువు చేస్తున్నది బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అడగడం మాని బీసీలకు ఎలాంటి రిజర్వేషన్లు అవసరం లేదు అని, మా బీజేపీ పార్టీ ఎలాంటి రిజర్వేషన్లకు వ్యతిరేక మనీ తన నిజస్వరూపాన్ని ప్రదర్శిస్తుంది. బీసీ వ్యతిరేకమైన ఈ రెండు పార్టీల దుర్మార్గాలను, మోసపూరిత వైఖరిని ఎండ ఘట్టాలనీ బీసీ సమాజానికి విజప్తి చేస్తున్న. బీసీ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యచరణ లోకి దిగుతామని పాలక పార్టీలకు హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిసి యునైటెడ్ ఫ్రంట్ పార్టీ విధి విధానాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు కె యాదవ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చీమల శ్రీనివాస్, Dr విద్యరాణి, ప్రకృతి వైద్యులు, అశోక్ షాక్య, సిలివేరు గాలయ్య, G కుమార్, మారపంగు వెంకట్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిటీ సభ్యులు

- అంబేద్కర్ నగర్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్.



**జయభేరి, మూసాపేట్ :**

మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా నూతన కమిటీ సభ్యులు, బస్తీ పెద్దలు మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్ కర్క నిఖిల్, జనరల్ సెక్రటరీ బోడ శివ లను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్క రవీందర్, కర్క డాకయ్య, కర్క శివశంకర్, జెల్ల రాము, బస్తీ వాసులు పాల్గొన్నారు.



## రైస్ డయాగ్నొస్టిక్ కార్డియాక్ & ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**జయభేరి, మహేశ్వరం :**

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో బజాజ్ షోరూం దగ్గర రైస్ డయాగ్నొస్టిక్ కార్డియాక్ & ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి. కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చి ముఖ ద్వారంను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి



**జయభేరి, మహేశ్వరం :**

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని RK పురం డివిజన్ లో అల్కాపురి X రోడ్, శ్రీకృష్ణ ఆలయం ప్రక్కన యాదవ నగర్ కాలనీ ఆర్చి ముఖ ద్వారంను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి. కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు సబితమ్మ అభిమానులు, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికపై అత్యాచారం చర్ల మండలంలో జరిగిందనే ప్రచారాన్ని ఖండిస్తున్నాం

**జయభేరి, చర్ల, ఆగస్టు 24 :**

చర్ల మండలం చత్తీస్గడ్ కు చెందిన వలస ఆదివాసి మైనర్ బాలిక అత్యాచార ఘటన చర్ల మండలంలో జరిగిందని కొందరు గుర్తుతెలియని ఆటో డ్రైవర్లు అత్యాచారం చేశారని కొన్ని మీడియాలో వస్తున్న తప్పుడు కథనాలను శ్రీ గణేష్ ఆటో యూనియన్ గా ఖండిస్తున్నాం అని అన్నారు చర్ల మండల ఆటో డ్రైవర్ల కే మచ్చ తెచ్చే విధంగా కొన్నీ మీడియలో వస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని వేరొక ప్రాంతంలో జరిగిన ఈ హత్యాచార ఘటనను చర్ల మండలంలో జరిగినట్టు మీడియా లో వస్తున్న తప్పుడు కథనాలు పూర్తి అవాస్తవని శ్రీ గణేష్ ఆటో యూనియన్ గా ఖండిస్తున్నామని ఇలాంటి ఘటనలు చర్లమండలో ఎన్నడూ జరగలేదని మీడియాలో ప్రచురించేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని ప్రచారం చేయాలని ఆటో యూనియన్ అధ్యక్షులు పామరు బాలాజీ అన్నారు. చత్తిస్గఢ్ ఆదివాసి మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన అమానుషమైన ఘటన అత్యాచార ఘటనకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## లంబడి హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక



**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 24:**

తుర్కపల్లి మండల కేంద్రంలో లంబడి హక్కుల పోరాట సమితి యువజన విభాగం గిరిజన విద్యార్థి సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. తుర్కపల్లి మండలాల లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా మాలోతు రమేష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కావూరి తిరుపతి, ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, యువజన మండల అధ్యక్షుడు వాంకుడోత్ సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ నవీన్ నాయక్, ఉపాధ్యక్షులు లావూరి సుమన్, గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు బానోతు సాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ వాక్కుడోత్ మహేందర్, ప్రధాన కార్యదర్శి చిన్న నాయక్ లకు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు దిరావత్ రవీనాయక్, కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెగావత్ శేఖర్ నాయక్, దిరావత్ రమేష్, జివిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ హరి కుమార్ నాయక్, గుగులోతు నరేష్ నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, సురేష్ నాయక్, బంజారా నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రిటైర్ ఫంక్షన్ సందర్భంగా సేవాసదనం నిర్మాణ నిధికి విరాళం



**జయభేరి, దేవరకొండ :**

తాడూరు సత్యనారాయణ రిటైర్డ్ ఉపాధ్యాయులు తన పదవీ విరమణ సమావేశం ధర్మేషపురం దేవి ఫంక్షన్ హాలు నందు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను, బంధువులను, ఉపాధ్యాయ స్నేహితులను, స్నేహితులను ఆహ్వానించినారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ కార్యవర్గం సభ్యులు జంపాల యాదగిరి, అలంపల్లి శ్రీనివాసులు వారి దంపతులను శాలువతో సత్కరించినారు. దీనికి సత్యనారాయణ ఆనందంతో పెన్షనర్స్ సేవాసదం మొదటి అంతస్తు నిర్మాణ నిధికి రూ. 15,116 విరాళం ప్రకటించినారు. పెన్షనర్ మిత్రులు అభినందనలు తెలియజేసినారు. నాకు ఈ అవకాశం కల్పించినందులకు తాడురు సత్యనారాయణ సంతోషం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మిత్రులు, సహా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



**పసిపాపను తన ఒడిలో పెట్టు కుని, తన కష్టాన్ని మరిచిన ఓ తల్లి...**
**పేదరికం ముందు ప్రేమ గెలిచింది...**
**బోయిన్పల్లి చౌరస్తాలో జయభేరి న్యూస్ దృశ్యం**

# వామపక్షాలకు దొరికిన వరం సురవరం

- జోహార్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో సురవరం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు

**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 24 :**



వామపక్షాలకు దొరికిన వారం సురవరం సుధాకర్ రెడ్డి. ఎర్ర జెండా విప్లవ వీరుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి. షాద్ నగర్ ముఖ్య కూడలిలో సిపిఐ నాయకుడు శ్రీను ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు శ్రీను నాయక్ మాట్లాడుతూ... సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితం కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమానికి అంకితం అంటూ తాను కార్మికుల , కర్షకుల పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ వారి హక్కులను సాధించడానికి అనేక ఉద్యమ మార్గాలను చూపించినటువంటి మహోన్నతంమైనా వ్యక్తి కాంగ్రెస్ సురవరం సుధాకర్ రెడ్డి కొన్ని దశాబ్దాలు సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్రం తో పాటు భారతదేశ వ్యాప్తంగా కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి ఆహర్నిషలు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు.ఇలాంటి గొప్ప వ్యక్తి ని కోలుపోయాం అంటే కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటు వారి ఆశయ సాధనలో మేము అందరం కంకణ బద్ధలై ఉద్యమ పోరాటలు నిర్వహిస్తామని అన్నారు.

**వారి ఆత్మకు శాంతి చేకూరాలని**
**భారత కమ్యూనిస్ట్ పార్టీ**

విద్యార్థి దశ నుంచి పార్టీ త్యాగ యాత్రలో, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతర పోరాటం సాగించారు. ఎర్ర జెండా పట్ల మీ నిబద్ధత, ధైర్యం, క్రమశిక్షణ తరతరాలకు స్ఫూర్తిగా అని ఆయనకున్న ఆలోచనలూ, మార్గదర్శకత్వం ఎప్పటికీ మాతోనే ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుద్దుల జంగయ్య, నర్సింహ రెడ్డి, మండల కార్యదర్శులు గడ్డం గంజయ్య ,గోవింద్ నాయక్, లింగం నాయక్, రమేష్ ,రవి ,నర్సింహ, ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ , సాయి ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యాపార పాలసీని వెంటనే ప్రకటించాలి

- డా చీమ శ్రీనివాస్, చైర్మన్, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్

**జయభేరి, హైదరాబాద్ :**




నేడు మార్వాడీల ఆధిపత్యం పై విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. కానీ సెంటిమెంట్ ను తాత్కాలికంగా రెచ్చ గొట్టి తమ రాజకీయ అస్తిత్వాన్ని కాపాడుకుందాం అని కొందరు ఈ అంశం ద్వారా రాత్రి కి రాత్రి నాయకులం అయి పోదామని కొందరు ఆవేశపూరితంగా రెచ్చగొట్టు తున్నారు.వాస్తవాలను లోతుగా ఆలోచించాల్సిన బాధ్యత తెలంగాణ ఉద్యమ కారులు బుద్ధి జీవుల పై ఉన్నది. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పదే పదే హెచ్చరిక చేసేవారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతగా పోరాడు తున్నామో రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత కూడా అంత కన్నా ఎక్కువగా తెలంగాణ పునర్ నిర్మాణం కోసం పోరాటం చేయాలి అని. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత గత 12 సంవత్స రాలు గా జరుగు తున్న ప్రభుత్వ విధానాలు ను గమనిస్తే తెలంగాణ పునర్ నిర్మాణం కోసం ఎటువంటి కార్యాచరణను ప్రారంభించనట్లు అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ పునర్ నిర్మాణం అంటే సీమాంధ్ర కార్పొరేట్ వర్గాల మార్వాడీల ఆధిపత్యం లేని సంపూర్ణ తెలంగాణ సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ ఉద్యమ నినాదాలను పూర్తిగా మరచి పోయి సమైక్య ఆంధ్రప్రదేశ్ లో ఆచరించిన కంటి తుడుపు సంక్షేమ పథకాలు ను మాత్రమే అమలు చేస్తూ అన్ని రంగాలలో సీమాంధ్ర కార్పొరేట్ వర్గాల ఆధిపత్యం కొనసాగేటట్లు పాలకులు చేస్తున్నారు. ఆనాడు ఉద్యమ సమయంలో లక్ష్య నాగళ్ళు తో దున్ని స్వాధీనం చేసుకుంటాం అన్న ఫిలిం సిటీ కి అదనంగా ప్రభుత్వ భూమి కేటాయించటం దేనికి సంకేతం. సినిమా రంగం లో నేటికి ఎవరి ఆధిపత్యం కొన సాగుతుంది? మీడియా రంగం మొత్తం ఎవరి ఆధీనం లో నడుస్తుంది? అన్ని కాంట్రాక్టులు ఎవరికి దక్కుతున్నాయి? ప్రైవేటు విద్యా వైద్య సంస్థలు లో ఎవరి చేతుల్లో నడుస్తున్నాయి? మార్వాడీల ఆధిపత్యం అన్ని జిల్లాల్లో ఎట్లా విస్తరించింది? చిన్న మధ్య తరగతి పెద్ద



పెద్ద పరిశ్రమలు ఎవరు అధీనం లో ఉన్నాయి? తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన తెలంగాణ ఉద్యమ కారుల జీవితాలు నేడు ఎట్లా ఉన్నాయి? అన్ని రాజకీయ పార్టీల లో తెలంగాణ ఉద్యమ కారుల కి ప్రాధాన్యత ఎలా ఉన్నది? మార్వాడీల వ్యాపార సామ్రాజ్యం ఇంతగా విస్తరించటానికి కారణం ఎవరు? కారణాలు ఆలోచించ కుండా సమస్యకు పరిష్కారం చూపెట్టకుండా ఆవేశ పూరిత సెంటిమెంట్ తో రెచ్చ గొట్టి పబ్బం గడుపునే పార్టీల.నాయకుల ఉచ్చులో పడితే నష్టపోయేది మనమే.100కి 100 శాతం మార్వాడీల ఆధిపత్యం ను తగ్గించాలి కానీ భారత రాజ్యాంగం లో ఉన్న హక్కుల పరంగా భారత దేశంలో ఎక్కడైనా ఎవరైనా వ్యాపారాలు చేసుకోవచ్చు అనే విషయాన్ని మరవొద్దు. ప్రతి రాష్ట్రం తమ రాష్ట్ర ప్రజల కి వ్యాపార రంగాలలో ప్రాధాన్యతను ఇవ్వాలి అనే విషయాన్ని మరవొద్దు.

మార్వాడీల ఆధిపత్యం తగ్గాలంటే మార్వాడీల గో బ్యాక్ అని ఆవేశపూరిత ఉద్యమం చేయాల్సిన అవసరం ఉన్నదా అని మేధావులు ఆలోచించాలి . విద్వేషాలు ను పెంచే ఉద్యమాలతో ఎవరికి నష్టం ఆలోచించాలి.

**తెలంగాణ వ్యాపార పాలసీ**
**వెంటనే ప్రకటించాలి**

మార్వాడీల పై ద్వేషం పెంచటం కాకుండా తెలంగాణ వ్యాపార రంగం లో ఉన్న పేద మధ్య తరగతి ప్రజలు కి తమ తమ వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవటానికి ప్రత్యేక తెలంగాణ వ్యాపార పాలసీ ను వెంటనే ప్రకటించాలి. ప్రతి తెలంగాణ పౌరుడు పౌరురాలు తెలంగాణ భూమి పుత్రుల వ్యాపారాలేనే ప్రోత్సహించాలి.ప్రతి వస్తువును సామాగ్రిని బట్టలు నుండి ఇంటి సామాగ్రి ఇంటి నిర్మాణ సామాగ్రి ప్రతి వస్తువును మన తెలంగాణ వ్యాపారుల దగ్గరనే కొనాలి. ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం ప్రభుత్వం అందించాలి.వడ్డీలేని రుణాలు పారిశ్రామిక వాడలలో 85 శాతం తెలంగాణ వాళ్లకే కేటాయించాలి. తెలంగాణ వ్యాపారస్తులకు ప్రత్యేక ప్రోత్సాహాలు పన్నుల ను తగ్గించటం లాంటివి చేయాలి. ఇతర రాష్ట్రాల వ్యాపార వర్గాల నుండి అధిక పన్నులు వసూలు చేయాలి. తెలంగాణ వ్యాపార పాలసీ మాత్రమే మార్వాడీల ఆధిపత్యం ను తగ్గిస్తుంది శాశ్వత పరిష్కారం అవుతుంది. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాపార పాలసీ కోసం కార్యాచరణ ను ప్రకటించ పోతున్నాము. తెలంగాణ ఉద్యమ కారులు మేధావులు బుద్ధి జీవుల ఆలోచించండి వ్యాపార పాలసీ కోసం అందరం కలసి పని చేద్దాము.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం
- 1965 నుండి 2025 వరకు విద్యనభ్యసించిన విద్యార్థుల ఆత్మీయ కలయిక

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 1965 నుండి 2025 వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. 1965 లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు చదువుకున్న అప్పటి విద్యార్థులు ఒకరికొకరు ఒకచోట సమావేశముగా ఏర్పడి ఆత్మీయంగా పలకరించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు ఎంతో క్రమశిక్షణతో విద్యార్థులు నేర్పి మేము ఉద్యోగాలలో స్థిరపడి ఉన్నత స్థాయికి ఎదగడానికి కారణమైన కళాశాల ఎంతో గొప్పదని పూర్వ విద్యార్థులు చెప్పుకొచ్చారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకచోట కలిసిన అప్పటి విద్యార్థులు చిన్న కళాశాలలో విద్యనభ్యసించినప్పటికీ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చిలువేరు కాశీనాథ్ మాట్లాడుతూ ఈ కళాశాలలో 1969లో విద్యను అభ్యసించిన సందర్భంలోనే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని, దేవరకొండకు 25 ఎకరాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సాధించుకున్నామని అప్పుడు చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. అందరం ఒకటి చోట చేరడం ఎంతో ఆనందంగా ఉందని అందరం కలిసి కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి కృషిచేసిన దేవరకొండ ఎల్ఐసి ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్, లాలు నాయక్ శ్రీనివాస్, ఇమ్మడి భద్రయ్య,బండారు కొండయ్య, కలకొండ కిషన్, సాదుకిషన్, పాష ,బండారు అశోక్, వనపర్తి మురళి, బీసీ సంఘం డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ , అనపటి లక్ష్మయ్య,బద్దెల సత్యనారాయణ ఇతర సభ్యులను పూర్వ విద్యార్థులు అభినందించారు.




# చెలరేగుతున్న కాంగ్రెస్ పార్టీ

- బిఆర్ఎస్ పార్టీ నాయకుల జోలికి వస్తే ఊరుకోం
- బిఆర్ఎస్ నాయకునిపై దాడి
- చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా
- అభివృద్ధిని మరిచి దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు
- మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జయభేరి, డిండి :**



డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కడారి పెద్దయ్య పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం కాంగ్రెస్ గుండాల చేతిలో గాయపడిన డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన కడారి పెద్దయ్య ను దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ నాయకుల జోలికి వస్తే



ఊరుకోం అని కాంగ్రెస్ నాయకులకు ఆయన హెచ్చరించారు. బిఆర్ఎస్ కార్యకర్తలలో అభద్రతా భావాన్ని పెంచేందుకు పన్నిన కుట్రలో భాగంగానే దాడులు చేయడం జరిగింది అని, ఈ కుట్రలు బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మస్థైర్యం ను దెబ్బతియలేవు అని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామాలలో అభివృద్ధి చేయకుండా దాడులకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారు అని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులు చేయడం దారుణం అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన తెలిపారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం..



**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి నాయకత్వంలో కొత్త కార్యాలయ ప్రారంభం జిల్లా కాంగ్రెస్ పార్టీకి మరింత ఉత్సాహాన్ని, శక్తిని తీసుకువస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శక్తివంతంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో NNK దుర్గ, శ్రీకాంత్, శరత్, కపిల్, అరుణ, మండల, మున్సిపల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బండ్ల గణేష్ ఇంట్లో జాలీ జాలీగా
# టాలీవుడ్ సినీ ప్రముఖులు..

టాలీవుడ్ ప్రముఖ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్నారు. గతంలో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి నిర్మించిన ఆయన ఇప్పుడు రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అయితే అప్పుడప్పుడు సినిమా ఫంక్షన్లు, ఈవెంట్లలో సందడి చేస్తుంటారు. అలాగే సోషల్ మీడియాలోనూ సినిమాలకు సంబంధించిన విషయాలను పంచుకుంటుంటారు. తాజాగా బండ్ల గణేశ్ ఇంట్లో పార్టీ జరిగింది. ఈ కార్యక్రమానికి అలీ, శ్రీకాంత్, బ్రహ్మాజీ, శివాజీ రాజా, శివాజీ, కృష్ణవంశీ, కె.రాఘవేంద్రరావు, రాజా రవీంద్ర, బీవీఎస్ రవి తదితర సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ ఫొటోలని బ్రహ్మాజీ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. '30 ఇయర్స్ ఇండస్ట్రీ. పార్టీ ఏర్పాటు చేసినందుకు థ్యాంక్యూ బండ్ల గణేశ్. యంగ్ అండ్ డైనమిక్ డైరెక్టర్‌స్‌తో సీనియర్ సిటిజన్స్.. కాదు కాదు సీనియర్ యాక్టర్స్' అని ఫన్నీ క్యాప్షన్ కూడా పెట్టాడు. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

కాగా పాత తరం హీరో, హీరోయిన్లు ఏటా కచ్చితంగా కలుస్తున్నారు. రీ యూనియన్లు, గెట్ టు గెదర్ పార్టీల పేరుతో ఒకే చోట చేరి ఎంజాయ్ చేస్తుంటారు. ఇప్పుడు బండ్ల గణేష్ ఇంట్లో పార్టీ కూడా దాదాపు ఇలాంటిదే. ఈ ఫొటోల్లోని చాలామంది ఎన్నో ఏళ్లుగా సినిమా ఇండస్ట్రీలో ఉంటున్నారు. నటులుగా, నిర్మాతలుగా, దర్శకులుగా సత్తా చాటుతున్నారు.

# బాలకృష్ణకు అరుదైన గౌరవం..



నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (గోల్డ్ ఎడిషన్)లో ఆయన పేరు చేరింది. ఈ సందర్భంగా భారతీయ చలన చిత్ర పరిశ్రమలో ఈ పురస్కారానికి ఎంపికైన తొలి తెలుగు హీరోగా ఆయన నిలిచారు. ఇటీవలే నటుడిగా ఆయన సినీప్రయాణం 50 ఏళ్లు పూర్తైన సంగతి తెలిసిందే. గత 50 సంవత్సరాలుగా హీరోగా వెండితెరపై అద్భుతమైన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్నారు బాలయ్య. ఇప్పటికీ హీరోగానే వరుస హిట్లు అందుకుంటూ దూసుకుపోతున్నారు. ఈ మేరకు ఆయన ఈ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 30న హైదరాబాద్ లో ఆయనను సత్కరించనున్నారు. ఈ పురస్కారానికి ఎంపికైన బాలకృష్ణకు ఆయన కుమార్తె బ్రహ్మణి, నటుడు నారా రోహిత్ తదితరులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం అఖండ 2 చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవలే ఆయన నటించిన భగవంత్ కేసరి చిత్రానికి జాతీయ అవార్డ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. 1974లో తాతమ్మకల సినిమాతో నటుడిగా సినీప్రయాణం స్టార్ట్ చేశారు బాలకృష్ణ. ఆ త్రవాత మంగమ్మగారి మనవడు, సీతారామ కల్యాణం, సమరసింహారెడ్డి , నరసింహనాయుడు, సింహా, లెజెండ్, అఖండ ఇలా ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఫ్యామిలీ ఎంటర్టైనర్, మాస్ యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. హిట్టు, ఫ్లాపులతో సంబంధమే లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నారు. ఇదంతా పక్కనపెడితే సినీరంగానికి ఆయన చేసిన సేవలకుగానూ కేంద్ర ప్రభుత్వం అందించిన పద్మభూషణ్ పురస్కారాన్ని బాలకృష్ణ కొన్ని నెలల క్రితమే అందుకున్నారు. ఇక 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో బాలయ్య నటించిన భగవంత్ కేసరి సినిమా ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. తాజాగా ఆయన పేరు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నారు.



# పాతికేళ్ల అమ్మాయిలా.. ఏం అందం రా బాబూ..

శిల్పాశెట్టి... సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. తెలుగు, హిందీ భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఈ అమ్మడు.. ప్రస్తుతం బుల్లితెరపై పలు రియాల్టీ షోలకు జడ్జిగా వ్యవహరిస్తుంది. ప్రస్తుతం ఆమె వయసు 50 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తరగని అందంతో పాతికేళ్ల అమ్మాయిల కనిపిస్తూ జనాలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. యాభై ఏళ్లు దాటినప్పటికీ ఇప్పటికీ స్లిమ్ గా , ఆరోగ్యంగా కనిపించడం వెనకున్న రహస్యాన్ని వెల్లడించింది. తన లుక్, ఫిట్నెస్ కు కారణంగా ఆహారపు అలవాట్లే ప్రధాన కారణమని తెలిపింది. బరువు తగ్గాలనే ఉద్దేశంతో చాలా మంది బ్రేక్ ఫాస్ట్ మానేస్తారని.. కానీ తాను మాత్రం ఆ తప్పు అస్సలు చేయనని తెలిపారు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిని తాగడంతో తన డే మొదలవుతుందని తెలిపారు. ఆ తర్వాత కాసేపటికి నాలుగు చుక్కల నోనీ జ్యూస్ తీసుకుంటానని చెప్పారు. ఆపై టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెతో ఆయిల్ పుల్లింగ్ తప్పనిసరి అని వివరించారు. బ్రేక్ ఫాస్ట్ లో సీజనల్ ఫ్రూట్స్, బాదం పాలు, మ్యూజ్లీ, ఉడికించిన గుడ్లు తీసుకుంటానని అన్నారు. మధ్యాహ్న భోజనంలో నెయ్యి తప్పనిసరిగా ఉంటుందని.. అయితే తాను పాటించే ఆహార అలవాట్లు అందరికీ సరిపడకపోవచ్చని అన్నారు. వైద్యుల సలహాతోనే డైట్, ఫిట్నెస్ ఫాలో కావాలని అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో శిల్పా శెట్టి చాలా యాక్టివ్ గా ఉంటున్నారు.



# నెట్టింట అందాల అరాచకంగా..

సీరియల్స్.. తెలుగు రాష్ట్రాల్లో ఏ స్థాయిలో క్రేజ్ ఉంటుందో చెప్పక్కర్లేదు. సినిమాల్లో నటీనటులుగా సెటిల్ కావాలనుకున్న చాలా మంది చివరకు సీరియల్లో పలు పాత్రలు పోషిస్తూ తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంటారు. ఇక సీరియల్ హీరోయిన్లకు ఉండే ఫాలోయింగ్ గురించి తెలిసిందే. సినిమా కథానాయికలకు పోటీగా సీరియల్ తారలకు ఫ్యాన్స్ ఉంటారు. సంవత్సరాల తరబడి సాగుతున్నప్పటికీ సీరియల్ చూసే జనాల సంఖ్య మాత్రం పెరుగుతూనే ఉంటుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సీరియల్ సెలబ్రెటీలకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. నెట్టింట ఈ తారలకు మంచి క్రేజ్ సంపాదించుకుంటారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ నటి.. సీరియల్లో ఎంతో పద్దతిగా.. ఎంతో అందంగా కనిపిస్తుంది. అద్భుతమైన నటనతో జనాలను కట్టిపడేస్తుంది. కానీ నెట్టింట మాత్రం అందాల అరాచకం సృష్టిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. పైన ఫోటోలో కనిపిస్తున్న నటి గుర్తుందా..? తెలుగులో పలు సీరియల్స్ చేసి జనాలకు దగ్గరయ్యింది. ఆమె పేరు మధుమిత.. ఈ బ్యూటీకి ఇన్ స్టాలో దాదాపు 6 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. మొదట్లో కన్నడలో పలు సీరియల్స్ చేసి సినీరంగంలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత తెలుగులోనూ పలు సీరియల్స్ చేసి గుర్తింపు తెచ్చుకుంది. సీరియల్స్ లో చీరకట్టులో మరింత పద్దతిగా కనిపించి సహజ నటనతో కట్టిపడేసింది. కానీ ఇప్పుడు మాత్రం సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. ఇన్నాళ్లు సీరియల్స్ లో హోమ్లీ పాత్రలలో కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు మాత్రం హాట్ హాట్ ఫొటోలతో అభిమానులను కవ్విస్తుంది.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సినీ పెద్దలు..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు పలువురు టాలీవుడ్ నిర్మాతలు. ఇటీవల జరిగిన టాలీవుడ్ సమ్మె కారణంగా చిత్ర పరిశ్రమలో అనేక సమస్యలు తలెత్తాయి. సినిమా షూటింగ్‌లు ఆగిపోవడంతో పాటు, సినిమాల విడుదలలు కూడా వాయిదా పడ్డాయి. ఈ పరిస్థితుల్లో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని, సమ్మె విరమించేందుకు చర్యలు తీసుకోవడం వల్ల పరిశ్రమకు భారీ ఊరట లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో టాలీవుడ్ నిర్మాతల సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు చెబుతున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు పూర్తిగా సహకారం అందిస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.. కానీ పరిశ్రమను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. ఎవరైనా చట్ట పరిధిలో పనిచేయాల్సిందేనని తనను కలిసిన నిర్మాతలు, దర్శకులకు స్పష్టం చేశారు.

సినీ పరిశ్రమలో పని వాతావరణం బాగుండాలని.. కార్మికుల పట్ల నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. పరిశ్రమలోకి కొత్తగా వచ్చే వారికి నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. స్కిల్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారు. పరిశ్రమలో నిర్మాతలు, కార్మికుల అంశంలో సంస్కరణలు అవసరమని చెప్పారు. నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి పాలసీ తీసుకువస్తే బాగుంటుందని చెప్పారు. పరిశ్రమ విషయంలో తాను న్యూట్రల్‌గా ఉంటాని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను ఉంచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com